REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 23-11-62

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 47

### దేశవ్యాప్తంగా పెకింగ్‌భక్తుల పట్టివేత

## నమ్మి మోసపోయేకంటే ముందుజాగ్రత్తే మంచిది!

దేశవ్యాప్తంగా బుధవారంరోజా 350 మంది కమ్యూనిస్టునాయకులు అరెస్టు గావింపబడినారు. ఈఅరెస్టులలో; ప్రజా రక్షణసంఘంలో కమ్యూనిస్టులకు స్థానమిచ్చి, వారి దేశభక్తిని శంకించవద్దని చెప్పిన శ్రీకామరాజుగారి మద్రాసు అగ్రస్థానం; బొంబయిలాగా అరెస్టులకు, మద్రాసులాగా కమ్యూనిస్టులకు సహృత్వ్య మిచ్చుటకు పూనుకొనుచున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఆంధ్రప్రదేశ్ ఆఖరుస్థానము వహించాయి. మద్రాసులో పందమంది, ఆంధ్రలో 22మంది అరెస్టు గావింపబడినారు. ఆంధ్రలో అరెస్టుగావింపబడిన వారిలో పుచ్చలపల్లిసుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మోటూరు హనుమంతరావు, నాగ్రుగడ్డ రాజగోపాలరావు, నండూరు ప్రసాదరావు, ఉద్దరాజు రామం, బద్దం ఎల్లారెడ్డి, కంభంపాటి సత్యనారాయణ, దేవులపల్లి వెంకటేశ్వరరావు ముఖ్యులు. అరెస్టయినవారిలో అర్ధరు శాసనసభ్యులు.

అరెస్టయిన ఇతర అగ్రనాయకులు. నంబూద్రిపాదు, జ్యోతిబాసు, ముజఫర్ అహమ్మద్, రామమూర్తి (మద్రాసు), కేరళ మాజీమంత్రులు అచ్యుతమీనన్, శ్రీమతి గౌరి; ప్రమోద దాసు గుప్త (బెంగాలు), బాబా గురుముఖ్‌సింగ్ (పంజాబు) వగైరాలు.

నమ్మి మోసపోవడంకంటే ముందు జాగ్రత్తే మంచిది!

# అస్సాం మూనెగనులపై చైనాకన్ను?

## వారి యుద్ధవ్యూహలక్ష్యం ఇదేనా?: చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలనామోదించడమంటే వారికి దాసోహమనడమే

### నేఫారంగం

సరిహద్దు యుద్ధానికి సంబంధించి శుక్రవారం మనం చెడువార్తలనే వినవలసి వచ్చింది. గత 14 తేది ఉన్నట్టుండి అకస్మాత్తుగా చైనావారు 20 వేల సేనలను నేఫారంగంలో దింపి వలాంగ్‌స్థావరాన్ని, సీలాకనుమను చుట్టుముట్టారు. మూడు రోజులు మనసైన్యాలు-చైనాసైన్యాలమధ్య భీషణసంగ్రామం జరిగినప్పటికి మన సేనలు, వెనకకు తగ్గాయి. వాలాంగ్, సీలా కనుమ ప్రాంతాలు చైనాసేనల వశమయ్యాయి. అంతటితో చైనాసేనలు ఆగలేదు. ఇంకా దక్షిణానికి తోసుకవచ్చి బొందిలామీద దాడిచేశాయి. అదిగత 18 తేది రాత్రి శత్రుసేనల హస్తగతమైనది. అక్కడనుంచి బొందిలాకు యింకా దక్షిణంగా తోసుకొనివచ్చాయి. హిమపర్వతదిగువభాగానికి 67 మైళ్ల దూరంలో పర్వతశ్రేణిలో చైనా, యిండియా సేనలు తలపడి వున్నవి. వలాంగుకు ఆగ్నేయంగా 80 మైళ్ల దూరంలోగల హాయూలియాంగ్ వద్ద ప్రస్తుతం మనసేనలు నిలచివున్నవి. నేఫాలో దాదాపు సగానికిపైగా చైనాసేనల ఆధీనంలోకి వచ్చినట్లే. ఈ పరిస్థితులలో దేనికైనా మంచిదని ముందు జాగ్రత్తకోసం, అస్సాములోని 50 వేల జనాభాగల తేజ్‌పూర్ పట్టణాన్ని ప్రజలు ఖాళీచేసారు. బొమ్‌డిలాలోగల రెండువేలమంది ప్రజలు గూడ సురక్షిత స్థానాలకు చేర్చబడ్డారు. అస్సామ్ మైదానాలకు ప్రస్తుతం చైనా సేనలు 80 మైళ్ల దూరంలో వున్నవి.

### సరిహద్దు సమర విశేషాలు

### లడఖ్ రంగం

నేఫాలో దాడిచేసిన సమయంలోనే లడఖ్ రంగంలోకూడ మనూక్ మీద చైనా సేనలు క్రొత్తదాడిని ప్రారంభించాయి. మనసేనలమధ్య చైనాబలాలమధ్య భీషణసంగ్రామం జరిగింది. అనేక గంటలసేపు పోరాటంజరిగి చైనీయులుదాడిని ఆకట్టుకోవడం అసాధ్యమనిపించిన తర్వాత నే జాంగ్‌లాస్థావరం ఈనెల 18 తేదిన శత్రుసేనల వశమైంది. చుసూల్‌కు తూర్పుగావున్న మరోస్థావరం, శత్రుసేనల ఐదుదాడుల అనంతరం 19 తేది సాయంత్రము శత్రుసేనల వైవశమైంది. ఈ స్థావరానికి బాగా సమీపంలోవున్న మరోరెండు చిన్నచిన్న స్థావరాలనుగూడ, తీవ్రమైన

—కొరకు 7 వ పేజీలో

నిర్మల కాఫీపొడి వారి

1963 సంక్రాంతి శుభ సమయంలో

గొప్ప బహుమతులు

1-12-62 తేది మొదలు 12-1-63 తేది వరకు అన్ని రొక్క బహుమతులే! మొత్తం ప్రైజులు 20. మొత్తం రూపాయలు రూ. 2666/- లు.

మావద్ద నిర్మల స్పెషల్ కాఫీపొడి 200 గ్రాములు కొన్న వారికి ఒక బిల్లు యివ్వబడును. అదే డూప్లికేటు బిల్లును అసామీపరుడునే ఒక సీలువేసిన పెట్టెలో వేయబడును. ఆ పెట్టెలోని డూప్లికేటు బిల్లులన్నియూ 14-1-1963 తేది సంక్రాంతి రోజున ఉదయం 9 గంటలకు మా అంగడివద్ద పెద్దల సమక్షమున (వాడకందార్లు గూడా ఉండవచ్చును.) ప్రైజులు యెత్తబడును. ప్రైజులు ఆ దినము మొదలు 31-1-63 తేదిలోగా తీసుకొనిపోవచ్చును.

ప్రైజులు:-
1-వ ప్రైజు:- రూ. 1000/- లు రొక్కం.
2-వ ప్రైజు:- రూ. 500/- లు ,,
3-వ ప్రైజు:- రూ. 250/- లు ,,
4-వ ప్రైజు:- రూ. 116/- లు ,,

మిగతా 16 ప్రైజులు - ప్రైజు 1-కి రూ. 50/- లు లెక్కను రూ. 800/- లు — మొత్తం రూ. 2666/- లు.

గమనిక:- 200 గ్రాముల కాఫీపొడి ప్యాకెట్టుతోగూడా అత్యంతాకర్షణీయమైన 14 X 20 క్యాలెండర్లు ఉన్నంతవరకూ ఉచితముగా యివ్వబడును. ప్రైజులయొక్క అన్ని విషయములలోను - అన్ని హక్కులున్ను నిర్మలా కాఫీ వర్క్సు వారికే కలిగియుండును. ప్రైజు వచ్చినవారు కాఫీపొడి బిల్లుచూపి ప్రైజును పొందాలి.

నిర్మలా కాఫీ వర్క్సు,
ట్రంకురోడ్డు—నెల్లూరు

నిర్మల కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు :: నెల్లూరు

మా కాతాదార్లందరికీ

గొప్ప అవకాశం!

1-12-62 నుండి

మా అభిమానులందరి అందుబాటుకొరకు అసలు నీలగిరి కాఫీ గింజలతో అప్పటికప్పుడే స్పెషలుగా తయారు చేయబడిన

*** నిర్మల స్పెషల్ కాఫీపొడి ***

200 గ్రాములు కొన్నవారికి – అత్యంతాకర్షణీయమైన

14×20 క్యాలెండరు

ఉచితంగా యివ్వబడును.

అందరి అందుబాటుకొరకు ఈ క్రింది చోట్ల దొరకును:

| | | |
|---|---|---|
| 1. నిర్మల కాఫీవర్క్సు | ... ... | ట్రంకురోడ్డు – నెల్లూరు |
| 2. శ్రీనివాసా స్టోర్సు | ... ... | ట్రంకురోడ్డు – నెల్లూరు |
| 3. పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ | ... ... | సుబేదారుపేట – నెల్లూరు |
| 4. పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ | ... ... | స్టోన్‌హౌస్‌పేట బస్టాండు – నెల్లూరు |
| 5. లక్ష్మీ ఫ్యాన్సీస్టోర్సు | ... ... | స్టోన్‌హౌస్‌పేట బస్టాండు – నెల్లూరు |
| 6. ఎ. కోటేశ్వరరావు | ... ... | స్టోన్‌హౌస్‌పేట బస్టాండు – నెల్లూరు |
| 7. లక్ష్మీస్టోర్సు | ... ... | ట్రంకురోడ్డు – కావలి |

గమనిక: 30-11-62 తేదినాటికి స్పెషల్ కాఫీపొడిలో మేముయిచ్చే కూపన్ల గడువు పూర్తిఅగును. ఆ రోజునుండి కూపన్లు ఇవ్వబడవు. ఆ తేదినాటికి అన్ని కూపన్లు ఇచ్చి ప్రైజులు తీసుకొనవచ్చును.

## హైదరాబాదులేఖ

(2 వ పేజీ తరువాయి)

తక్కినా అవ్ర శ్రమ లు, అవస్థలూ ఉంటా పులుపూనేవున్నాయి.

నోరులేని, అలంకారం లేనంత మాత్రాననే ఆక్రందనం చేయలేని దేవుళ్ల సొమ్మును జాతీయరక్షణనిధికి విరాళంగా ఇవ్వడానికి వీలులేకుండా ప్రభుత్వం ఒకకొత్త నిషేధము ప్రవేశ పెట్టింది. ప్రభుత్వపాలకుల దైవశక్తికి ఇది నిదర్శనంగా పరిగణింపడానికి వీలులేదు. దైవశక్తి కంటేకూడా దేశశక్తియే ప్రజ్ఞ నమనుకో వలసిన తరుణంయిది. దేశంవుంటేనే గదా దేవుడువుంటాడు! కాబట్టి దేవుడి దేశశక్తి కూడా ప్రస్ఫుటం కావలసిందేగాని, అడ్డు గట్లు పనికిరావు. ఈవిషయంలో ప్రభుత్వమువారు యింతతొందరగా సవరించు కుంటే అంతమంచిది.

పొదుపు పొదుపు అంటూ ప్రచారము చేస్తూ, రాష్ట్రప్రభుత్వంమాత్రం సిరో పత్ర వర్తివలె, నృత్య, గీత, గానాలతో కాల క్షేపంచేసుకుంటూ, మణిపూర్ బృందాలని, ఆ బృందాలని డబ్బు వ్యయంచేయడాన్ని సత్వరం తగ్గించుకోవాలె. ఈ విషయములో సమాచారశాఖామంత్రి శాస్త్రి శ్రద్ధ వహించి, తమశాఖలో ఖర్చులను పూర్తిగా తగ్గించాలె.

---

## ఇదీలోకవృత్తం

(3-వ పేజీ తరువాయి)

సంప్రదింపులు, సంప్రదింపులా పరమ మర్గాలంతో? నేల ముక్కు కురాయింది, బుద్ధిచెప్పించడంగదా కర్తవ్యం?

సర్వప్రపంచం ఏకమై చైనా త్రిగజా సంహారానికి పూనుకోవలెను.

. . .

**పాక్** నియంత అయూబ్‌ఖాన్ తన సీమలోని పత్రికల విద్వేషాతలను లెక్క చేయక, ధైర్యంగా ఈ సంకట సమయంలో తాను ఇండియాను బాధించనని అభయ మివ్వటం హర్షింపదగినది. నియంతలు ఎదటివారికోసం బందిఖానా తయారు చేస్తారు. కడకు తమ కే తమరాజ్యాలు బందిఖానాలైపోతవి. ఎదటివారి స్వేచ్ఛను హరించి, స్వాతంత్ర్యాన్ని ఎవరూ అనుభవించలేరు.

పాక్-భారత బంధం పెకమైనది. ఎన్ని భేదాలున్నా ఈ వాస్తవాన్ని మరచిపో రాదు. దేశాలువేరైనా బంధం ఒకటే. ప్రాపంచిక వైపరీత్యాలవలన ఇరువురు వేర్వేరు త్రోవలలోపోతూ వుండవచ్చును. అంతమాత్రాన ఉమ్మడిమందిని మరచి పోయి పరస్పరం వైరాలు సాధించుకుంటూ కూర్చోవడం తగదు.

ఈ చైనాయుద్ధం మూలాన జాతీయ సమైక్యత, ఇంటెగ్రేషన్, ఇమోషనల్ ఇంటెగ్రేషన్, అనగా ఇదీ నాదేశం అనే సహజమైన భావన, అనగా జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి అనే తలంపు సిద్ధించినట్లుగానే, ఇండియా-పాక్ మైత్రి కూడా ప్రాప్తించి, ఈ పరద్వయ ప్రసాదం మన మహాయజ్ఞానికి కలిసివస్తే, అంత కన్నా కావలసిందేమున్నది?

. . .

**మన** విదేశాంగనీతిలో మార్పురావ లెననేవారు కండ్లుండియూ చూడలేనివారు, వీనులుండియూ వినలేనివారు. అమెరికా రాయబారి పలుకులను విన్నారా? అవతలో మనకు మహోపకారంచేస్తున్న అగ్రరాజ్య శ్వేతా మ జే మన విధానానికి ఆమోదముద్ర స్పష్టంగావేసినా, వీరికి మాత్రం తృప్తిలేదు.

మన కేంద్రప్రభుత్వంకూడా ఇప్పుడు న్నట్లువుంటూ, మనయుద్ధగతి విషయంలో


# రవి స్పెషల్ కాఫీపొడి

## వెండిలోటా బహుమతి పొందండి

మా 400, 200, 100 గ్రాముల కాఫీపొడి పొట్లములలో కూపన్లను వుంచుతున్నాము.

400 గ్రాముల కూపన్లు 100 గాని - 200 గ్రాముల కూపన్లు 200 గాని - 100 గ్రాముల కూపన్లు 400 గాని యిచ్చినవారికి పెద్ద వెండిలోటా బహుమతి యివ్వబడును.

ప్రతివారు వాడుటకు అభిలాషపడుతున్న

## రవి కాఫీ వర్క్సు,

ట్రంకురోడ్డు :: నెల్లూరు


మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

Sc. 1962-వ సం॥ వ్యాజ్యపు నె 331 రు

బక్కాని పుల్లయ్య - సాకిన - మార్కాపురం } —వాది.

పిట్టా యర్రయ్య - సాకిన - భాతిపురం - కంభం తాలూకా —ప్రతివాది.

పిట్టా యర్రయ్యకు:-

వాది ప్రామిసరీనోటుబాకీనిమిత్తం సిమీద వ్యాజ్యం తెచ్చినందువల్ల సదరుదావాకు ప్రత్యుత్తరం చెప్పగలందులకు 30-11-62 తేది పగలు 10 గంటకు స్వయముగా ఈ కోర్టులో హాజరైనీ ఆక్షేపణలు తెలుపుకొనక తప్పిపొయ్యె యెడల నీ పరోక్షమందు ఆ వ్యాజ్యమును విమర్శచేసి తీర్మానించబడునని నీవు తెలుసుకోవలసినది.

—వై లక్ష్మయ్య. వాదిఅడ్వకేటు.

గుంటూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S No 28 of 1961.

షన్ముల చెంచిమ్మా —వాది.

చెల్లమేకల చింపిరయ్య } —ప్రతివాది.
వరద్ సాంబశివరావు }

వాది ఖర్షయింటు పరిహారం నిమిత్తం ప్రతివాదిపై దావావేసినాడు. గాన సదరు దావాలో ప్రతివాది హాజరగుటకు నోటీసు నిమిత్తం 11 12 62 తేదికి వాయిదావేసినారు. సదరు తేది పగలు 11 గంటలకు ప్రతివాదిగాని, ప్రతివాదితరఫున వకీలుగారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు చెప్పుకోని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించ బడునని యిందుమూలముగా ప్రతివాది తెలుసుకోవలెను.

—పి శౌరయ్య. వాదిఅడ్వకేటు


# జాగ్రత్త!

## ధూమర్లు శత్రువులకి సాయపడతాయి.

DA 62/573


అనవసరమైన వివాదాలను పుట్టించడం మంచిదిగాదు. ఇక ఈ విషయమై తర్క వితర్కం అగేమార్గం చూడవలెను. ఇది మహాత్మాచేతిలో, పరిపాలించేపార్టీ చేతిలో వున్నది.

ముందేమిరానున్నదో తెలియదు. పెంద లకడనే మేల్కొని ఇల్లు చక్కబెట్టుకోవడం మంచిది. ఈ సమయంలో ఎవ్వరూ కేవలం పాక్షిక దృక్పథాన్ని వెల్లడిచేసుకునే అవకాశం లేకుండా మనకేంద్రంలో హైకమాండ్ ఏర్పాటుగావడం అత్యవసరం. దూరదృష్టితో సంచరించడం చాలాముఖ్యం.

---

## మనదేశం

(3 వ పేజీ తరువాయి)

వాదనను తిరస్కరిస్తూ పరోక్షంగా శ్రీ కృష్ణమీనన్‌ను ప్రధాని సమర్థించడాన్ని సభ్యులు హర్షించలేకపోయారు. మొత్తంమీద యీసారి పార్లమెంటు సమావేశం చర్త్రాత్మకం గావడం విశేషం.

### చావన్‌వారసుడు

దేశరక్షణశాఖామంత్రిగా కేంద్రానికి వెడుతున్న శ్రీ వై. బి. చావణ్ స్థానంలో, మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా రెవెన్యూశాఖమంత్రి శ్రీ యమ్. యస్. కన్నమవార్ ఎన్నుకోబడ్డారు. ఆయన పదహారుమందితో మంత్రి వర్గసభ్యులతో పదిహేనుమంది ఉపమంత్రులతో క్రొత్తమహారాష్ట్ర మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడంగూడా జరిగిపోయింది. శ్రీ కన్నమవార్ 62 ఏండ్ల వృద్ధ కాంగ్రెస్ నాయకుడు, విదర్భప్రాంతీయుడు.

---


# శ్రేయోభివృద్ధి "ధర్మనిధి" లాటరీలు

[కలక్షన్ సెంటర్]

| | టిక్కెట్టు: | ముగింపుతేది: | డ్రా తేది: |
|---|---|---|---|
| కలకత్తా రేంజర్స్లబ్: | రూ. 2/- | 8-12-62 | 27-12-62 |
| D. B. చారిటీస్ ఫండ్: | రూ. 2/- | 10-12-62 | 31-12-62 |
| S. B. చారిటీస్ ఫండ్: | రూ. 1/- | 24-12-62 | 28- 1-63 |
| 4-వ బారాబతి "రాఫిల్": | రూ. 1/- | 10- 1-63 | 10- 2-63 |
| 14-వ జె. సి. రాఫిల్: | రూ. 1/- | 22- 2-63 | 24- 3-63 |

S.W.S.L.B [మైసూరు] రు. 3-50 న. పై. ప్రతినెల ఆఖరుతేది "డ్రా"

పోస్టుద్వారా టిక్కెట్లు పొందకోరువారు పోస్టుఖర్చులు అధనము పంపుడు

**N. V. ఆచారి. ప్రొ॥ "శ్రీనివాస్‌ట్రస్టు"**

(టౌన్‌హాలుఎదుట) ట్రంకురోడ్డు-నెల్లూరు. (ఆంధ్ర)



# ఎండ్రిన్

* * *

ఎండ్రిను దొరకదనే భయం పనిలేదు

రైతులకు కావలసినంత కొనవలెనుటల్లో మా ఫ్యాక్టరీ వద్ద గాని - నెల్లూరులో మా ఆఫీసు వద్దగాని సరఫరా చేయగలము

ఆంధ్ర

టోకామిల్ కంపెనీ,

నెల్లూరు.



# నూతన పోకడ!

# పూర్ణ కాంటీన్

* * * *

నెల్లూరు ట్రంకురోడ్డులో నిపుణులైన పని వారలతో అభిరుచులన్నీ కలిపి తయారు చేయబడు పలురకములైన పదార్థములతో మా అభిమానులను ఆహ్వానిస్తున్నాము.

తేది త్వరలో తెలుపుతాము

* * * * * *

— గమనిక —

మా కాంటీన్‌కు అవసరమగు పాలను మా యెదుటే పిండి పోయువారు కావలయును.

వివరములకు:-

## పూర్ణ బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట—నెల్లూరు


Edited, Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.